# భక్తులతో కిటకిటలాడిన చిన్న వెంకన్న ఆలయం

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** శేషాచల కొండపై పోటెత్తిన భక్తులు శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో వేసవి సెలవులు ముగియనుండటంతో విద్యార్థులు, తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ, కార్యకర్తలు, నాయకులు, భారీగా వివిధ ప్రాంతాల నుంచి శుక్రవారం రాత్రి కాలినడకన వచ్చి స్వామివారి ఆలయ ప్రాంతాల్లో నిద్రించి వేకువ జామునే కేసుఖండన శాల వద్ద తలనీలాలు సమర్పించుకుని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కంపార్ట్మెంట్లు,దర్శనం క్యూలైన్లు, ప్రసాదాల క్యూలైన్లు, భక్తులతో కిక్కిరిసాయి. స్వామి వారి దర్శనం అనంతరం శ్రీ వకులు మాతా నిత్యా అన్నదాన పథకములో స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.






భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల ఏఈవోలు,సూపర్డెంట్లు, సిబ్బంది, దగ్గరుండి పర్యవేక్షించారు.


నేటి దినపత్రిక
17వ
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,9 జూన్ 2024




## నేడు,రేపు రామోజీరావు మృతికి
# సంతాప దినాలు



**ఏలూరు,మేజర్న్యూస్:** పద్మ విభూషణ్, ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ సిహెచ్. రామోజీరావుమృతికి నివాళిగా 2 రోజుల ప్రభుత్వం సంతాప దినాలుగా ప్రకటించింది. ఈమేరకు అధికారిక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ నెల 9,10 తేదీలను సంతాప దినాలుగా ప్రకటిస్తూ సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు జాతీయ పతాకాన్ని సగం వరకూ అవనతం చేయాలని సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అధికారికంగాఏవేడుకలు నిర్వహించరాదని పేర్కొంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారనిఈదృష్ట్యా సంబంధిత అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులను పాటించాలని సూచించారు.















# మంత్రులు ఎవరు?

## పాత,కొత్తల మేలికలయిక ఉంటుందా?..
## రఘురామకృష్ణం రాజుకు స్పీకర్ పోస్ట్ ఖరార్ అయిందా?

**ఏలూరు,సూర్యబ్యూరో :** ఈనెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగానారాచంద్రబాబునాయుడుమరో సారి ప్రమాణ స్వీకారంచేయనున్నారు. అనంతరం నూతన మంత్రులనియామకంజరగనుంది.ఈకొత్త క్యాబినెట్లో పశ్చిమగోదావరి జిల్లా నుండి విజయం సాధించిన వారిలో పాత,కొత్త నాయకుల మేలి కలయిక ఉంటుందా?అనేచర్చజిల్లాలో జరుగుతోంది.ఉమ్మడి జిల్లాలోని ఏలూరు,నరసాపురం పార్లమెంటరీ స్థానాల పరిధిలో ఎంపీ అభ్యర్థులతో సహా14అసెంబ్లీ స్థానా ల్లో తెలుగుదేశం – జనసేన – బిజెపి పార్టీల ఎన్డీఏ కూటమి అభ్యర్థులు అందరూ విజయం సాధించారు. వైఎస్ఆర్సిపి నుండిఏఒక్కరూగెలవక పోవడం గమనార్హం. కాగా ఈ నూతన మంత్రివర్గ కూర్పులో ఎవరికి స్థానం దక్కుతుందనే అంశంపై జిల్లాలో జోరుగాఆపార్టీలో చర్చలు జరుగుతున్నాయి.

గతంలో వైసీపీ నుండి ఎంపీగా బాధ్యతలు నిర్వహించి, ఇప్పుడు ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎన్నికైన కనుమూరి రఘురామకృష్ణం రాజుకు స్పీకర్ స్థానం దక్కుతుందా అనే అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. తానుస్పీకర్గా బాధ్యతలు నిర్వహిస్తానని ఆయన వ్యాఖ్యానిస్తున్నారు.కాగా పాలకొల్లు నుండి హాట్రిక్ సాధించిన డాక్టర్ నిమ్మల రామానాయుడుకు ఈసారిమంత్రిపదవి దక్కుతుందనిస్థానిక నాయకు లు, కార్యకర్తలు ధీమావ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బీసీ కోటాలో పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు,అటు కాంగ్రెస్లో,ఇటు టిడిపిలో మంత్రి పదవులు చేపట్టిన పితాని సత్య నారాయణకు మరోసారి మంత్రివర్గంలో స్థానం ఉంటుందా? ఇక కైకలూరు నుండి బిజెపి అభ్యర్థిగా విజయం సాధించిన మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్కు మళ్లీమంత్రి పదవి లభిస్తుందనే అంశం తెరపైకి వచ్చింది. ఇక జనసేనలో ప్రత్యేక గుర్తింపు కలిగిన తాడేపల్లి గూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్కు మంత్రిపదవి లభిస్తుందని భావిస్తున్నారు.

లేదా మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడినాయకర్కు అవకాశం లభిస్తుందా? నూజివీడు నుండి టిడిపి అభ్యర్థిగా గెలిచిన మాజీ మంత్రికొలుసు పార్థ సారధి: కి ఛాన్స్ ఉంటుందా? అని రకరకాలుగా కూటమిలో చర్చలు ప్రారంభమయ్యాయి.మరికొన్ని రోజుల్లోనే మంత్రి వర్గంపై స్పష్టత రానుంది.

## లోక్ సభ స్పీకర్ను కలిసిన బిజేపి నేత సతీష్




**నర్సాపురం,మేజర్న్యూస్ :** మూడో సారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు నర్సాపురం బిజెపి కన్వీనర్ మేకల సతీష్ ఢిల్లీ వెళ్లారు. శనివారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

## జర్నలిజానికి గుర్తుగా రామోజీ రావు నిలిచిపోతారు
### - ఎమ్మెల్యే రోషన్ కుమార్



**చింతలపూడి,మేజర్ న్యూస్:** తెలుగు పత్రికా రంగం, ప్రసార మాధ్యమాల్లో విప్లవాత్మక మార్పులకు బీజం వేసిన మహనీయుడు రామోజీరావు అని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు. ఆయన ఫోటోకు నివాళులర్పించి ఎమ్మెల్యే మాట్లాడుతూ. విలువలతో కూడిన జర్నలిజానికి గుర్తుగా రామోజీ రావు నిలిచిపోతారని అన్నారు. 'ఈనాడు, ఈటీవీతో తనదైన ముద్ర వేశారు. ఎల్లవేళలా తెలుగు రాష్ట్రాలు, దేశం బాగుండాలని తపించేవారు. తెలుగు భాషను అభిమానించిన విధానం, తపన అందరికీ ఆదర్శం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత చిరంజీవి యువతచే ఎమ్మెల్యే బొలిశెట్టికి సత్కారం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం శాసన సభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన బొలిశెట్టి శ్రీనివాస్ని ఆయన నివాసంలో అఖిలభారత చిరంజీవి యువత కలిసి సత్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ రౌతు సోమరాజు అధ్యక్షత వహించారు, రాష్ట్ర చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి గట్టు గోపి కృష్ణ, జిల్లా కార్యదర్శి మట్ట రాంబాబు, శ్రీరంగం అంజి బాబు, నల్లగంచల రాంబాబు, పెంటపాడు మండలం అధ్యక్షులు పుల్ల బాబి,రూరల్ మండలం అధ్యక్షులు అడపా ప్రసాద్,అధికార ప్రతినిధి సబ్జా సుబ్బు, గుండుమోగులు సురేష్, కర్రీ సత్యనారాయణ, మేన నానాజీ,మలపాకు చిట్టి, స్వామి నాయుడు, ఎడ్లపల్లి శ్రీరాం, మెరుగు రాజగోపాల్, మెగా అభిమానులు పాల్గొన్నారు. రానున్న కాలంలో చిరంజీవి యువత శాసనసభ్యునికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకుంటామని తెలియజేశారు.

# జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం

### - ప్రసన్న వెంకటేష్కు రిటర్నింగ్ అధికారుల ప్రశంసలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు జిల్లా కలెక్టర్ చేసిన కృషి అందరికీ స్ఫూర్తి దాయకం,అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణితో పాటు పలువురు రిటర్నింగ్ అధికారులు అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసిన సందర్భంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కు అభినందన సత్కారం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు జాయింట్ కలెక్టర్ పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జెసి లావణ్య వేణి మాట్లాడుతు సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగడానికి చిత్తశుద్ధితో పని చేసి వృత్తి ధర్మాన్ని పారదర్శకంగా పాటిస్తూ, ఎవ్వర్ని నొప్పించకుండ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అభినందనీయులన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు ఐటిడిఎ పిఓ యం.సూర్య తేజ,ఆర్డీవోలు ఎన్ఎస్ కె ఖాజావలి,వై.భవానీ శంకరీ,కె.అద్దయ్య , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుకె.భాస్కర్,యం.ముక్కంటి,జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి కలెక్టర్ పూల మొక్కలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగాకలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతు జిల్లాలోఎన్నికలఅధికారుల కృషి,వారు అందించిన సహకారం అద్వితీయ మన్నారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన అందరికీ మరో మారు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములైన మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.అదే విధంగా స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు,కౌంటింగ్ హాళ్ల ఏర్పాటుకు అన్నివిధాల సహకరించిన సిఆర్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం,ప్రిన్సిపాల్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రేమ మందిరంలో ఎమ్మెల్యే బడేటి చంటి పూజలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక ఆదివారపుపేటలో కొలువైయున్న శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరాన్ని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) శనివరం సందర్శించి బాబాకి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా దేవాలయ పర్యవేక్షకులు ఇసుకపల్లి తాతారావు ఎమ్మెల్యేకి పూర్వకుటుంబంతో స్వాగతం పలికారు. అర్చకులు వారితో మంగళ హారతులు విశిష్ట పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బాబా సేవకులు బడేటి చంటి ని దుస్సాలువతో,బొకేలతో సత్కరించారు. బాబా చిత్రపటాన్ని అందజేసి ఎమ్మెల్యేకి అభినందనలు తెలిపారు. చంటి మాట్లాడుతూ నాకు ఇంత అఖండ విజయాన్ని చేకూర్చిన మీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటూ దేవాలయానికి సంబంధించి ఎటువంటి సహాయ, సహకారాలు కావాలన్నా నా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కరిస్తానని అన్నారు. ఆలయ అభివృద్ధికి అన్ని వేలల వేనలేని కృషి చేస్తున్న ఇసుకపల్లి తాతరావుని వారికిసహాయ, సహకారాలు అందిస్తున్న సేవకులు అందరికీ చంటి అభినందనలు తెలిపారు.

# జర్నలిజం చరిత్రలో ముగిసిన మహా అధ్యాయం



**దెందులూరు,మేజర్ న్యూస్:** స్వర్గీయ రామోజీరావు అస్తమయం పట్ల ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జర్నలిజం ద్వారా సమాజ శ్రేయస్సు కోసం,రాజ్యాంగ పరిరక్షణ కోసం,పేద వాడి సమస్యల పరిష్కారం కోసం తన ఈనాడు పేపర్ ద్వారా,ఈటివి ద్వారా అహర్నిశలు పోరాటం చేసిన మహనీయుడు రామోజీ రావు అని అన్నారు. అటు పత్రికా రంగంలో,ఇటు ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో జర్నలిజం పట్ల విశ్వసనీయతకు మారు పేరుగా సుదీర్ఘ కాలంగా సేవలు అందించి,ప్రియ ఫుడ్స్,మార్గదర్శి చిట్స్,రామోజీ ఫిలింసిటీ సహా అనేక సంస్థల స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించి,సామాన్య వ్యక్తి స్థాయి నుంచి ఒక మహోన్నత శక్తిగా కష్టపడి ఎదిగి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన దార్శనికుడు రామోజీ రావు అని చింతమనేని నివాళులు అర్పించారు. అలాంటి మహనీయుడునీ సైతం తప్పుడు కేసుల్లో ఇరికించి ఒక్క రోజు అయినా జైల్లో పెట్టాలి అని చూసిన సైకో జగన్ తీరుని రాష్ట్రం మొత్తం చూసి బాధ పడిందన్నారు. రామోజీ రావు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని పేర్కొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ ప్రారంభం





**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక రామకోటి వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ ని జేండా ఊపి ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి),వివిధ హొదాలల్లోఉన్నతెలుగుదేశం-జనసేన-బిజెపినాయకులు పాల్గొన్నారు.


# వాలంటీర్ వ్యవస్థతో పార్టీకి కార్యకర్తలు దూరం

### - ఐపాక్ టీం ఒక పనికిమాలిన సంస్థ
### - మాజీ డిప్యూటీ సీఎం కొట్టు




**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** వాలంటీర్ వ్యవస్థతో పార్టీకి కార్యకర్తలు దూరమయ్యారని, వైసీపీ ఓటమికి ఇది ఒక పెద్ద కారణమని రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్య నారాయణ అభిప్రాయ పడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన ఎన్నికల ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓటమికి గల కారణాలను విశ్లేషించారు. వాలంటీర్ వ్యవస్థ,ఐప్యాక్, జగన్ చుట్టూ కోటరీగా చేరిన కొంతమంది అధికారులు తప్పు దోవ పట్టించారన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, తనకు ఓటమి కొత్త కాదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా తాను ఏనాడు రిలాక్స్ కాలేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం చిత్తశుద్ధితో కృషి చేశానని కొట్టు చెప్పారు. వ్యాపారాలను వదిలి తానురాజకీయాలలోఎంతో పోగొట్టు కున్నాను అన్నారు.అయినా తాను ఎప్పుడు వెనక్కు తగ్గలేదని,తగ్గే ప్రసక్తే ఉండదన్నారు.నియోజక వర్గంలో అనేక అభివృద్ధి పనులు మంజూరు చేయించానని చెప్పారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల, చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇలాఅనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు మంజూరు చేయించి పనులు మొదలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు ఫలితాలు అనంతరం దాడులకు పాల్పడడం చాలా దారుణమని ఖండించారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని,స్ఫూర్తిగా తీసుకో వాలని సూచించారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వార్డులు, గ్రామాలనుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దృష్టికి పంచాయతీ ఉద్యోగుల సమస్యలు



**నరసాపురం,మేజర్న్యూస్:** ఎన్నో ఏళ్లుగా పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యమ్ యల్ ఏ బొమ్మిడి నాయకర్ కు విన్నపించారు. శనివారం నర్సాపురం,మొగల్తూరు మండలల గ్రామ పంచాయతీ సిబ్బందినాయకర్ ను స్థానిక జనసేన కార్యాలయం లో మర్యాద పూర్వకముగా కలిశారు.ఈ సందర్భంగా వారి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో అందే వెంకట సుబ్బారావు, చింత రాజారెడ్డి, ఏసత్తిబాబు కె శ్రీను, సుగుణరావు బి కాంతారావు, మాణిక్యాల రావు,యేసుబాబుతదితరులు పాల్గొన్నారు.

## రామోజీ వ్యక్తి కాదు వ్యవస్థ

**ఏలూరు,మేజర్న్యూస్:** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజిరావు మరణం పట్ల కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక మండలి మాజీ సభ్యులు పులి శ్రీరాములు సంతాపం తెలిపారు.కృషి ఉంటే సామాన్యుడు కూడాఅసమాన్యుడుగాఎదగవచ్చనిరుజువుచేసిన ఆయన ధన్యజీవి అన్నారుపత్రికా టీవీ సినిమా చిట్ ఫండ్,రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణం ద్వారా తాను ఎదిగి లక్షలాది మందికి ఉపాధి కల్పించారని ఆయన పేర్కొన్నారు.కష్టపడే నైజంతో నిత్యకృషీవలుడైన రామోజీ ఎందరికో ఆదర్శప్రాయుడన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో రామోజీ ఫిలిం సిటీ నిర్మించి తెలుగు వారికి మరింత ఖ్యాతిని తెచ్చారని పులి శ్రీరాములు నివాళులర్పించారు.

సూర్య
పశ్చిమ గోదావరి
ఆదివారం
9 జూన్ 2024


# అక్షర యోధుడు రామోజీరావు



**కైకలూరు,మేజర్ న్యూస్:** కైకలూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అక్షర యోధుడు,రామోజీ గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.. వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు,దేశానికి ఎన్నో సేవలు అందించారు. ఎన్నో సవాళ్లు సమస్యలను అధిగమించి ఎక్కడ తల ఉంచకుండా విలువలతో నడిపించిన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం ఆయన ఇక లేరు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహరావు,కో- కన్వీనర్‌లు బొమ్మనబోయిన విజయలక్ష్మీ,భలే ఏసురాజు, పోలవరపు లక్ష్మీరాణి, కె.కె.బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియ నాయకుడు పొన్నమండ నాగేశ్వరరావు మృతి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర అగ్నికుల క్షత్రియ నాయకుడు పొన్నమండ నాగేశ్వరరావు(78) శనివారం మృతి చెందారు.ఆయనకు భార్య,కుమారుడు, కుమార్తె కలరు. సుదీర్ఘ కాలం పాటు తెలుగుదేశంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంటూ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. నాగేశ్వరరావు మృతదేహాన్ని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నారాయణ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

# 15,16,17 తేదీలలో రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరులో సీతారామ రాజు ప్రాంగణం (టుబాకో మర్చంట్స్ అసోసియేషన్ హాల్) లో ఈనెల 15,16,17 తేదీలలోరైతు కూలీసంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ వెల్లడించారు. శనివారం స్థానిక జాబిల్లి అతిథి గృహంలోజరిగినవిలేకరుల సమావేశం లో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఝాన్సీ మాట్లాడుతూ 15వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రారంభ సభ జరుగుతుందని, తాను సభకు అధ్యక్షత వహిస్తానని వివరించారు. **ప్రారంభోపన్యాసకులు :** సుబోధ్ మిత్ర (ఏఐకెఎకెఎస్ అఖిలభారత కన్వీనర్,పశ్చిమ బెంగాల్)వక్తలుఅరవింద్ సిన్హా (ఏఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి)ఆహ్వాన సంఘ అధ్యక్షుల స్వాగత ఉపన్యాసం: డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య (ఆహ్వాన సంఘ అధ్యక్షులు, విశ్రాంత సూపరిండెంటెంట్ ప్రభుత్వాసుపత్రి ఏలూరు) పాకలపాటి రఘు వర్మ ఎమ్మెల్సీ,సంకు మనోరమ మహిళా సామాజిక ఉద్యమ కార్యకర్త, డి.ఆదినారాయణ విశాఖ స్టీల్ ప్లాంట్ గుర్తింపు యూనియన్ కార్యదర్శి, శ్రీకాంత్ మహంతి ఏఐకెఎంకెఎస్ నాయకులు ప్రసంగిస్తారని తెలిపారు. అదే రోజుసాయంత్రం 4గం.ఊరేగింపు జరుగుతుందన్నారు. అనంతరం మునిసిపల్ ఆఫీసు వద్ద బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. 16వ తేదీన వ్యవసాయ రంగ సంక్షోభం - పాలకుల విధానాలు - మన కర్తవ్యాలుపై సదస్సు జరుగుతుందని, ఈసదస్సులో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రి శ్వరరావు ప్రారంభిస్తారని,సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ, డాక్టర్ కొల్లా రాజమోహన్, దళిత బహుజన నాయకులు వై కోటేశ్వరరావు, ఇంకా పలు రాష్ట్రాల నాయకులు ప్రసంగిస్తారని తెలిపారు.
17వ తేదీన కోటయ్య నగర్‌లో ప్రతినిధుల సభ, ప్రజా కళాకారుల కార్యక్రమాలు ఉంటాయని ఝాన్సీ వెల్లడించారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎంఎస్ నాగరాజు,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల కార్యదర్శి ఎస్.కె భాషా తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు కు ఘన నివాళులు



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** చింతలపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామోజీరావు కు ఘనంగా నివాళులు అర్పించిన ఉమ్మడి కూటమి నాయకులు. నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ ఈనాడు అధినేత రామోజీరావు మరణం చాలా బాధాకరమని, ఆయన ఎంతో మందికి మార్గదర్శి అని,జీవితాంతం ప్రజల పక్షాన అక్షరాన్ని నిలిపి, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, జనసేన మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు, చిట్లురి ధర్మరాజు,అది జగన్ , కనుమత రెడ్డి రాజారెడ్డి, తాళ్లూరి చినబాబు, తాటి అప్పారావు, కొత్తపూడి శేషగిరిరావు, మనిద్రసింహ, చిలుకూరి శ్రీనివాసరెడ్డి,పల్లె మున్నా,రాజారత్నం, గోపి, మాటూరి అనిల్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## రామోజీరావు మృతి తీరని లోటు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనాడు సంస్థల అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు మృతి వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఏ రవి తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరఫున ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రామోజీరావు మృతికి పార్టీ జిల్లా కమిటీ తరఫున తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నామని,వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని అన్నారు. తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావు కే దక్కిందని కొనియాడారు. పత్రికను మారుమూల గ్రామాలకు కూడా చేర్చడం, స్థానిక వార్తలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రత్యేకంగా టాబ్లాయిడ్లు తీసుకురావడం ఆయన ప్రత్యేకత అని తెలిపారు. తెలుగు ప్రముఖుల్లో ఒకరైన రామోజీరావు మృతి తీరని లోటని, వారి మృతికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## రామోజీ మరణం పత్రికా రంగానికి తీరని లోటు



**పాలకోడెరు,మేజర్ న్యూస్:** తాను అడుగు పెట్టిన ప్రతి రంగం లోనూ విజయం సాధించిన రామోజీరావు జర్నలిజంలో మకుటం లేని మహారాజు, తెలుగు భాష పరిరక్షణకు పాటుపడిన అక్షరయోధుడు రామోజీరావు అని పాలకోడేరు మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి ఠాగూర్ కోటేశ్వరరాజు అన్నారు. ఆయన శనివారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రామోజీ మరణం తెలుగు పత్రికా రంగానికి తీరని లోటన్నారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దొంగ కృష్ణ, రామోజీ మరణానికి సంతాపం వ్యక్తం చేశారుచిత్రం పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## విద్యార్ధులకు త్రిభాషా నిఘంటువుల పంపిణీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక పవర్‌పేటలోని హిందీ నికేతన్ వజ్రోత్సవాల సందర్భంగా హిందీ నికేతన్‌లో హిందీ భాషా కోర్సులు అభ్యసించే విద్యార్థినీ విద్యార్ధులకు యస్ ఆర్ పబ్లికేషన్స్ సౌజన్యంతో మాతృదేవోభవ ట్రస్ట్ వారి నేతృత్వంలో తెలుగు,హిందీ, ఆంగ్ల భాషలకు సంబంధించిన త్రిభాషా నిఘంటువులు ఉచితంగా పంపిణీ చేశారని సంస్థ అధ్యక్షుడు వి వెంకటస్వామి తెలియజేశారు. వెంకటస్వామి మాట్లాడుతూ పద జ్ఞానము భాష నిధి అని,ఆ నిధిని సాధించాలి అంటే ప్రతి విద్యార్ధి నిఘంటువును అధ్యయనం చేసి పద జ్ఞానం పెంచుకోవాని, తద్వారా వాక్య జ్ఞానాన్ని,భాషా జ్ఞానాన్ని పొందవచ్చునని అన్నారు.మాతృదేవోభవ సంస్థ కార్యదర్శి కూచిపూడి సత్యనారాయణ, మాతృదేవోభవ సంస్థ కోశాధికారి పూడి భాస్కరరామం,రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎల్.వెంకటేశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాతృదేవోభవసంస్థసభ్యులు వి.హరినారాయణ,పి వెంకటరత్నం ,హిందీ నికేతన్ విద్యార్ధిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ,అంబేద్కర్,శివాజీ విగ్రహాల తొలగింపు బీజేపీ నిరంకుశానికి పరాకాష్ట



**భీమవరం,మేజర్‌న్యూస్:** బీజేపీ నిరంకుశ,స్వార్ధపూరిత,మతతత్వ, కుటిల రాజకీయాలకు పరాకాష్టే పార్లమెంట్ ఆవరణలో గాంధీ, అంబేద్కర్,ఛత్రపతి శివాజీల విగ్రహాల తొలగింపు అని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు.శనివారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఆవరణలో మహనీయుల విగ్రహాల తొలగింపు నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెఎన్వీ గోపాలన్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు, ముస్లిం మైనారిటీ నాయకుడు ఛాన్ భాషా, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిరుమాని కామేశ్వరరావు మాట్లాడుతూ దేశ ఔన్నత్యానికి, ప్రతిష్టకు, మతసామరస్యానికి,లౌకిక రాజ్యాంగ స్ఫూర్తికి,దేశ చరిత్రకు ప్రతిరూపాలుగా నిలిచిన మహనీయుల విగ్రహాల తొలగింపు బీజేపీ మతోన్మాద పాలనకు అద్దం పడుతుందన్నారు.ఢిల్లీలోని పాత పార్లమెంట్ భవనం ప్రజల సందర్శనార్థం మ్యూజియంగా తీర్చిదిద్దుతామని చెపుతున్న ప్రభుత్వం గాంధీ, అంబేద్కర్ ఛత్రపతి శివాజీ లాంటి మహనీయుల విగ్రహాలను మాత్రమే తొలగించి బిర్సాముండా, మహారాణ ప్రతాప్ లాంటి మరికొందరి విగ్రహాలను యధాస్థానంలో వుంచడంలో బీజేపీ ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తొలగించిన మహనీయుల విగ్రహాలను యధాస్థానంలో వుంచాలని డిమాండ్ చేశారు.

# పత్రిక రంగంలో నూతన ఒరవడి సృష్టించిన రామోజీరావు



**కలిదిండి,మేజర్ న్యూస్:** ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి చాలా దురదృష్టకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో రామోజీ రావు చిత్రపటమునకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ పత్రిక రంగంలో నూతన ఒరవడి సృష్టించి తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి రామోజీరావు అని తెలిపారు. భారత ప్రభుత్వం చే పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న ఘనత రామోజీరావుదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమణి పాండురంగారావు, కోకా తాతయ్య,ఒడుగు గణపతి, దున్న సత్యనారాయణ, రాజనాల పరుశురామయ్య, తిరుమని నాగరాజు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, వాతాడి రాంబాబు, బలగం పరమేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ రావుకు నివాళులర్పించిన టీడీపీ



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** ఈనాడు,ఈ టివి అధినేత, సినీనిర్మాత రామోజీ రావు అకాల మృతి పట్ల ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ మాట్లాడుతూ మీడియా రంగంలో తెలుగు భాష గొప్ప తనాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ రామోజీ రావు అని గుర్తుచేశారు. అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను తన సంస్థ లలో కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కట్టం రాంబాబు,శాఖ మూరి సంజీవులు,కరటూరు రాధ కృష్ణ,కొమ్మన వేంకటేశ్వర రావు ,నూప శ్రీరాములు,కోటి పల్లి ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ మృతి తీరని లోటు

-టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ఈనాడు పత్రికాధినేత రామోజీరావు మరణం యావత్ ప్రజానీకానికి తీరని లోటని కైకలూరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కొడాలి వినోద్ పేర్కొన్నారు. రామోజీ మృతికి టిడిపి నాయకులు శ్రద్ధాంజలి ఘటిస్తూ ముదినేపల్లి ఎన్డీఏ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణాజిల్లా పెదపారుపూడి నుండి అట్టడుగు నుండి కీర్తి ప్రతిష్టలు పొంది ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారిదిగా దశాబ్దాలుగా ప్రజాపక్షాన పోరాడి అందరి మన్ననలు పొందిన వ్యక్తి మరణాన్ని మేము జీర్ణించుకోలేకపోతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దాకరం సర్పంచ్ జాస్తి రాజా , ఎస్సీ సెల్ నాయకులు పంతగాని సురేష్ , విజయ్ , వెంకటేష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు నగరంలో గల ప్రైవేటు,కార్పొరేటు విద్యాసంస్థలు అధిక ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి కిషోర్ అన్నారు. శనివారం ఉదయం పవర్ పేట సిపిఎం కార్యాలయం నందు జరిగిన నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా స్కూలు కాలేజీల ఫీజులు పెంచుకుంటూ పోతున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు, జీవో 53, 54 ప్రకారం ప్రైవేటు స్కూలు, కాలేజీలలో 1 నుండి 5వ తరగతి వరకు పదివేల లోపు, 6 నుండి 10 తరగతి వరకు రూ.15వేలు కాలేజీల్లో సైన్సు,ఆర్ట్స్ గ్రూపుల బట్టి 15 నుండి 17,500 వరకు మాత్రమే ఫీజులు వసూలు చేయాలని అన్నారు. కానీ ప్రైవేటు విద్యాసంస్థల్లో 1 నుండి 5వ తరగతికి రూ.15 వేల నుండి 40 వేల వరకు, 6 నుండి 10 తరగతికి 30 వేల నుండి 65 వేల వరకు, కాలేజీల్లో అయితే 70 నుండి లక్ష రూపాయల వరకు ఫీజుల వసూళ్లు చేస్తూ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎక్కడ ప్రభుత్వ నిబంధనలు అమలు చేయడం లేదని విమర్శించారు. 2009 విద్యాహక్కు చట్ట ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా సీట్లు కేటాయించాలని, అది ఎక్కడ అమలు చేయడం లేదని అన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నగర నాయకులు కె రామాంజనేయులు,వి సాయిబాబు,వివిఎన్ ప్రసాద్,బి జగన్నాథరావు, జి రవి కిషోర్, వైయస్ కనకరావు, ఎం.అరుణకుమారి, హైమ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతికి ప్రెస్ క్లబ్ నివాళులు



**నర్సాపురం,మేజర్ న్యూస్:** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నివాళు లర్పించింది. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ భవనంలో గౌరవాధ్యక్షులు పండా నాగేంద్ర త్రినాధ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించారంటూ కొనియాడారు. అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం పనిచేశారని అన్నారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ రావు పత్రికా రంగంలో చిరస్థాయిగా నిలిచిపోయారని సీనియర్ జర్నలిస్టుసి హెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేలాది మందికి ఉపాధి కల్పించారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఈనాడు శ్రీనివాస్, మద్దాల మురళిధర్, గంటఆనందరాజు,రాజా రమేష్, అధికారి కొండ, విసివి రాము,పండు, విజయ్ కుమార్, భగవాన్,దివి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాబ్జి,తాతాజీలను సత్కరించిన ఆర్యవైశ్యులు





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం కూటమి విజయంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీలను వారి కార్యాలయాల్లో కలిసి ఆర్యవైశ్యుల సత్కరించారు. తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మాజీ అధ్యక్షులు ఒబిని శెట్టి నటరాజు, పేరూరి కాశయ్య, వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్, పులవతి మల్లికార్జున, ప్రసాదు సూరిబాబు పలువురు పెద్ద సంఖ్యలో సన్మానాలు చేశారు. ఓటమి నుండి వైశ్యులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా మేము చూసుకుంటాము అన్న హామీ లభించడం తమకు ఎంతగానో ఆనందంగా ఉందని సేవా తత్పరత కలిగిన మాపై ఏ విధమైన కక్ష సాధింపు చర్యలు చేయకుండా ఉంటే మా సేవ మేం చేస్తామంటూ పలువురు వక్తలు మాట్లాడారు.

# రామోజీరావు మృతికి పాత్రికేయుల సంతాపం



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** ఈనాడు గ్రూపుల సంస్థల అధినేత రామోజీరావు మరణం తీరని లోటని వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ జీలుగుమిల్లి పాత్రికేయులు సంతాపం తెలియజేశా రు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కోలా రాము మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి,అక్షర జ్యోతి,తెలుగు వారు గర్వించదగ్గ వ్యక్తి, తెలుగు జాతి ఖ్యాతి గడించిన అక్షర యోధుడు, స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ప్రకృతి పరంగా విపత్తుల వచ్చినప్పుడు ప్రజలకు అండగా ఉంటూ వాళ్లకు స్కూల్స్, ఇల్లు కట్టించిన గొప్ప సేవకుడు అని కొనియాడారు. తన సంస్థ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించిన మంచి మనిషి.ఈనాడు గ్రూపుల సంస్థల అధినేత రామోజీరావు మరణం తీరని లోటని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఊడ కృష్ణ ప్రసాద్ ,బొంతు రామారావు, బొంతు రామకృష్ణ, క్రొవ్విడి నాగేంద్రప్రసాద్,సిరి శెట్టి రాఘవులు, కడిమి సాయి,కూరాకుల ఆంజనేయులు ,భట్టు సందీప్, ధారా మనోజ్,రవి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధానిగా మోదీ 3వ సారి ఎన్నిక పట్ల హర్షం : చాట్రాతి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** భారతదేశ చరిత్రలో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా ముచ్చటగా మూడు సార్లు ప్రధానమంత్రి పదవిని చేపట్టడం భారత దేశ పౌరుడిగా గర్వించదగ్గ విషయం అని బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.అలాగే ఎన్డీయే కూటమి కి కృషి చేసి మంచి ఫలితాలను అందించినందుకు చంద్రబాబు,పవన్ కు ఎన్డీయే భాద్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలో రాక్షస పాలనకు ప్రజలు బుద్ధి చెప్పి రాముడి పాలన నీ స్వాగతిస్తున్నారనీ ఎపి రూపు రేఖలు మారే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని అభివృద్ధి లో ఎపి మొదటి స్థానంలో ఉండబోతోందన్నారు.రాష్ట్రం లో బిజెపి, జన సేన,టిడిపి పార్టీలు సమిష్టి కృషి తో మంచి ఫలితాలు లభించాయని చాట్రాతి ప్రసాద్ అన్నారు.

# శ్రీ శ్రీ కుమారుడు శ్రీరంగం వెంకటరమణ మృతికి ప్రగాఢ సానుభూతి

**ఏలూరు,మేజర్ న్యూస్:** శ్రీ కుమారుడు శ్రీరంగం వెంకటరమణ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి తెలిపారు. 59 సంవత్సరాల వయసులో అనారోగ్యంతో అమెరికాలో మృతి చెందినట్లుగా ఆయన బావమరిది గుంటూరులో ఉంటున్న డాక్టర్ రమణ యశస్వి శుక్రవారం వార్తల ద్వారా తెలిపినట్లు చెప్పారు. వెంకటరమణ భార్య మాధవి గణపవరం వాస్తవ్యులుగా తెలిపారు. 25 ఏళ్ల క్రిందటే అమెరికా వెళ్లి ఫైజర్ కంపెనీ పరిశోధన విభాగంలో ఉద్యోగంలో చేరారని పేర్కొన్నారు. ఈ దంపతులకు కుమారుడు శ్రీనివాసరావు, కుమార్తె కవితలు ఉన్నారని అన్నారు. వీరి మరణంతో సాహితీ లోకం దిగ్భ్రాంతికి గురైందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాపాన్ని,వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు చెప్పారు.